# స్పోర్ట్స్

## టీమ్ఇండియా క్రికెటర్లకు అలర్ట్- హోటల్ నుంచి బయటకు రావొద్దని పోలీసుల ఆర్డర్!




అండర్సన్- తెండుల్కర్ టెస్టు సిరీస్?లో రెండో మ్యాచ్?కు రంగం సిద్ధమైంది. బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు ఈ టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. బిర్మింగమ్?లోని ఎడ్జ్?బాస్టన్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. అయితే ప్రస్తుతం బర్మింగమ్?లో ఉన్న భారత క్రికెటర్లను భద్రతాపరమైన కారణాలతో హోటల్ నుంచి బయటకు రావొద్దని అక్కడి పోలీసులు సూచించారు. ప్రస్తుతం ఇది క్రీడా వర్గాల్లో హాట్ టాపిక్?గా మారింది. ఇంగ్లాండ్ పర్యటనలో రెండో టెస్టు నేపథ్యంలో టీమ్ఇండియా క్రికెటర్లు ఇప్పటికే బర్మింగమ్ చేరుకున్నారు. ఈ క్రమంలో మంగళవారం బర్మింగ్‌హామ్ నడిబొడ్డున సెంటినరీ స్క్వేర్‌లో అనుమానాస్పద వస్తువు కనిపించడంతో భారత క్రికెట్ జట్టును హోటల్ లోపలే ఉండాలని పోలీసులు కోరారు. ఈ విషయాన్ని బీసీసీఐ వర్గాలు కూడా ధ్రువీకరించాయి. అనుమానాస్పద వస్తువు కారణంగా సెంటనరీ స్క్వేర్‌ను ఆధీనంలోకి తీసుకున్నట్లు బర్మింగ్‌హామ్ సిటీ సెంటర్ పోలీసులు తెలిపారు. అలాగే సమీపంలో పలు భవనాలను ఖాళీ చేయించామని ఆ వైపు రావొద్దని పోలీసులు కోరారు. భారత క్రికెట్ జట్టు సభ్యులు తమ హోటల్ సమీపంలో తిరిగే అవకాశం ఉండడంతో ముందు జాగ్రత్తగా వారిని బయటకు రావొద్దని కోరారు. మంగళవారం కెప్టెన్ శుభమన్ గిల్ సహా 8మంది ఆటగాళ్లు ఎడ్జ్‌బాస్టన్‌లో ట్రైనింగ్ సెషన్‌లో పాల్గొనగా మిగిలిన 10 మంది విశ్రాంతి తీసుకున్నారు. గంట తర్వాత సెంటినరీ స్క్వేర్‌లో నిర్బంధం ఎత్తేశామని రాకపోకలకు అనుమతిస్తున్నట్లు పోలీసులు సోషల్ మీడియాలో ప్రకటించారు.

## యశస్వి జైస్వాల్ హాఫ్ సెంచరీ.. లంచ్ బ్రేక్ సమయానికి టీమిండియా 98/2




ఇంగ్లండ్, టీమిండియా మధ్య రెండో టెస్ట్ ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ప్రారంభమైంది. ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా లీడ్స్‌లో జరిగిన మొదటి టెస్ట్‌లో టీమిండియా ఓటమి పాలైన సంగతి తెలిసిందే. దాదాపు వారం రోజుల విరామం తర్వాత ఎడ్జ్‌బాస్టన్‌లో రెండో టెస్ట్ మొదలైంది. టాస్ గెలిచిన ఇంగ్లీష్ జట్టు బౌలింగ్ ఎంచుకుంది. ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్‌కు జట్టులో చోటు దక్కింది. స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను పక్కన పెట్టి మరీ వాషింగ్టన్ సుందర్‌ను తీసుకున్నారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఆరంభంలోనే ఎదురు తిరిగింది. తొలి మ్యాచ్ సెంచరీ హీరో కేఎల్ రాహుల్ (2) 9 ఓవర్లోనే అవుటయ్యాడు. క్రిస్ వోక్స్ వేసిన బంతిని డిఫెన్స్ ఆడబోయి క్లీన్ బౌల్డ్ అయ్యాడు. అయితే మరో ఎండ్‌లో ఓపెనర్ యశస్వి జైస్వాల్ సమయోచితంగా రాణించాడు. 69 బంతుల్లో 11 ఫోర్లతో 62 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. రాహుల్ అవుట్ అయిన తర్వాత బ్యాటింగ్‌కు దిగిన కరుణ్ నాయర్ (50 బంతుల్లో 31) ఫర్వాలేదనిపించాడు. జైస్వాల్, కరుణ్ నాయర్ రెండో వికెట్‌కు 80 పరుగులు జోడించారు. లంచ్ బ్రేక్‌కు ముందు కరుణ్ నాయర్ అవుటయ్యాడు. బ్రైడన్ కార్స్ వేసిన 23.3వ బంతికి హ్యారీ బ్రూక్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. దీంతో టీమిండియా రెండో వికెట్ కోల్పోయింది. సెకెండ్ డౌన్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (1 నాటౌట్) బ్యాటింగ్‌కు దిగాడు. తొలి రోజు ఆటలో 25 ఓవర్లు పూర్తైన తర్వాత భోజన విరామ సమయానికి టీమిండియా 98/2తో నిలిచింది.

## కోర్టు తీర్పుపై స్పందించిన మహ్మద్ షమీ మాజీ భార్య హసిన్ జహాన్





భారత క్రికెటర్ మహ్మద్ షమీ తన భార్య హసిన్ జహాన్ మధ్య గత కొన్ని సంవత్సరాలుగా విడాకుల గొడవలు నడుస్తున్న విషయం తెలిసిందే. అయితే ఇదే విషయంలో కలకత్తా హైకోర్టు మహ్మద్ షమీకి తన విడిపోయిన భార్య హసీన్ జహాన్‌కు జీవన ఖర్చులకు గాను 4 లక్షల రూపాయలు చెల్లించాలని ఆదేశించింది. ఈ మొత్తంలో 1.5 లక్షలు హసీన్ జహాన్‌కు, 2.5 లక్షలు వారి కుమార్తె ఐరాకు చెల్లించాల్సి ఉంటుంది. అయితే కోర్టు ఇచ్చిన ఈ తీర్పుపై ఈ రోజు షమీ భార్య హసీన్ జహాన్ స్పందించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. "నేను పెళ్లి చేసుకునే ముందు మోడల్‌గా, సినిమాల్లో నటించేదానిని.

### బిగ్ బ్యూటిఫుల్ బిల్లుపై మస్క్ యూటర్న్.. ట్రంప్‌పై ప్రశంసలు

పెళ్లి తర్వాత షమీ నన్ను నా వృత్తిని వదులుకోవాలని బలవంతం చేశాడు. నేను గృహిణి జీవితాన్ని మాత్రమే గడపాలని అతను కోరుకున్నాడు. నేను షమీని ఎంతగానో ప్రేమించాను కాబట్టి.. ఆయన నిర్ణయాలను నేను సంతోషంగా అంగీకరించాను. కానీ ఇప్పుడు నాకు సొంత సంపాదన లేదు. మా పోషణకు షమీ అన్ని బాధ్యతలను భరించాలి. అందుకే అతను దీనిని తిరస్కరించినప్పుడు మేము కోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది. దేవుడు ఎప్పుడు నేరం చేసిన వారిని క్షమించాడు. అతను తన కుమార్తె రక్షణ, భవిష్యత్తు, ఆనందాన్ని చూడలేదు. అతను అన్యాయ మార్గంలో ఉన్నప్పుడు నేను న్యాయం మార్గంలో ఉన్నందున అతను నన్ను నాశనం చేయలేదు." అని చెప్పుకొచ్చింది

# సినిమా చిత్రం

## 'కన్నప్ప' ఎఫెక్ట్ బంపర్ ఆఫర్ అందుకున్న ప్రీతి ముకుందన్.. స్టార్ నటుడితో రొమాన్స్! (పోస్ట్)





యంగ్ హీరోయిన్ ప్రీతి ముకుందన్ కు పరిచయం అక్కర్లేదు. ఈ అమ్మడు 'ఓం భీమ్ బుష్' సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. కానీ ఈ చిత్రం బాక్సాఫీసు వద్ద మెప్పించలేకపోయింది. డిజాస్టర్‌గా నిలవడంతో ప్రీతికి అనుకున్నంత పాపులారిటీ దక్కలేదు. అయినప్పటికీ ఈ అమ్మడు భారీ ప్రాజెక్ట్ 'కన్నప్ప'లో హీరోయిన్‌గా నటించే అవకాశం కొట్టేసింది. ఈ చిత్రాన్ని మోహన్ బాబు అవా ఎంటర్‌టైన్‌మెంట్స్, 24 ఫ్రేమ్స్ బ్యానర్‌పై నిర్మించారు.

### కూతురితో రొమాన్స్ చేయడంపై ఆమిర్ ఖాన్ షాకింగ్ కామెంట్స్.. దుమ్మెత్తిపోస్తున్న నెటిజన్లు

అయితే ఇందులో అన్ని అక్షయ్ కుమార్ , మోహన్ లాల్, మోహన్ బాబు, కాజల్ అగర్వాల్ , బ్రహ్మానందం, వంటి స్టార్స్ కీలక పాత్రలో నటించారు. మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా వచ్చిన ఈ సినిమా భారీ అంచనాల మధ్య జూన్ 27న థియేటర్స్‌లో విడుదలైంది. మిక్స్‌డ్ టాక్‌తో బాక్సాఫీసు వద్ద రాణిస్తోంది. ఇదిలా ఉంటే.. తాజాగా, ప్రీతి ముకుందన్ ఓ బంపర్ ఆఫర్ అందుకుంది. మలయాళ స్టార్ హీరో నివిన్ పౌలీ మూవీలో ప్రీతి హీరోయిన్‌గా నటిస్తోంది. అఖిల్ సత్యన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి జస్టిన్ ప్రభాకరన్ సంగీతం అందించారు.

### దయచేసి మా ఇద్దరి మధ్య అభిప్రాయ బేధాలు తీసుకురావద్దు.. నిర్మాత ఎమోషనల్ వీడియో

ఇక ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా.. క్రిస్మస్ కానుకగా థియేటర్స్‌లోకి రాబోతుంది. ఈక్రమంలో.. మూవీ మేకర్స్ ఈ మూవీకి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ విషయాన్ని తెలుపుతూ ప్రీతి ముకుందన్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఈ చిత్రానికి 'సర్వం మాయ' అనే టైటిల్ ఫిక్స్ చేసినట్లు తెలిపింది. ఈ పోస్ట్‌కు "పక్కనే ఉన్న దెయ్యం నివిన్ పౌలీ" అనే క్యాప్షన్ జత చేసింది. ఇక విడుదలైన పోస్టర్‌లో ఆయన నామాలు పెట్టుకుని వెరైటీగా చూస్తూ కనిపించారు. ఇక ప్రీతి పోస్ట్ చూసిన నెటిజన్లు ఆమెకు ఆల్ ది బెస్ట్ చెబుతున్నారు.

## అఖండ-2' నుంచి బిగ్ అప్డేట్ విడుదల.. జనని పాత్రలో యంగ్ బ్యూటీ ఫిక్స్..

నందమూరి బాలకృష్ణ , బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో రాబోతున్న మోస్ట్ వెయిటెడ్ మూవీ 'అఖండ-2'. ఈ సినిమాను 14రీల్స్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మిస్తుండగా.. బాలయ్య చిన్న కూతురు తేజస్విని సహ నిర్మాతగా వ్యవహరిస్తోంది. ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ 'అఖండ'కు సీక్వెల్‌గా తెరకెక్కుతోంది. ఇక ఇందులో సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ మూవీ దసరా కానుకగా సెప్టెంబర్ 25న గ్రాండ్‌గా థియేటర్స్‌లో విడుదల కాబోతుంది. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన అప్డేట్స్ విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

'కన్నప్ప' ఎఫెక్ట్ బంపర్ ఆఫర్ అందుకున్న ప్రీతి ముకుందన్..స్టార్ నటుడితో రొమాన్స్! (పోస్ట్)





అంతేకాకుండా భారీ అంచనాలను పెంచాయి. దీంతో ఈ చిత్రం అప్డేట్స్ ఎప్పుడెప్పుడు వస్తాయా? అని సినీ ప్రియులు, అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో.. తాజాగా, 'అఖండ-2' నుంచి అప్డేట్ ఇస్తూ మూవీ మేకర్స్ ట్విట్టర్ ద్వారా ఆమె పోస్టర్‌ను షేర్ చేశారు. ఈ సినిమాలో 'భజరంగ బాయిజాన్' ఫేమ్ హర్షాలీ మల్హోత్రా 'జనని' పాత్రలో నటిస్తున్నట్లు ప్రకటించారు. ఈ చిత్రంతో ఆమె టాలీవుడ్ ఇండస్ట్రీకి పరిచయం కాబోతున్నట్లు తెలిపారు. ఇక విడుదల చేసిన పోస్టర్‌లో ఎల్లో, వైట్ కలర్ కాంబినేషన్‌లో ఉన్న లెహంగా ధరించి నగలతో హర్షాలీ మెరిసిపోతూ కనిపించింది. ప్రస్తుతం ఈ పోస్టర్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచుతోంది. అసలు ఆమె ఇందులో ఏ పాత్రలో నటిస్తుందా? అనే ఆసక్తి ప్రేక్షకుల్లో పెరిగిపోయింది.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com